ప్రజాశక్తి
శనివారం 30 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

రాష్ట్ర అభివృద్ధికి కంకణం

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి అద్దంకి- మేదరమెట్ల

రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కోరిశపాడు మండలం శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని కోణాలలో అభివద్ధి చేసే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందన్నారు. 100 సమస్యలలో 70 సమస్యలకు పైగా పట్టాదార్ పాస్ పుస్తకముల పైనే వస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాస్‌పుస్తకాలపై తమ బొమ్మలు వేయించు కుందన్నారు. హద్దు రాళ్లతో వ్యాపారం చేసిందన్నారు. ఇప్పుడు ఆ సమ్యలు సరిచేయడానికి కొన్ని కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుడు ఎలాంటి పాస్ పుస్తకాలు రైతు వద్ద ఉండేవో అదే పద్ధతిలో అదే క్రమంలో పాస్ పుస్తకాలు రైతులకు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. కోరిశపాడు మండలంలోని పలు గ్రామాల్లో తాగునీరు, మురుగు కాలువల సమస్య ఎక్కువ ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సత్వరమే పరిష్కార మార్గం చూపించాలన్నారు. తన దష్టికి వచ్చిన ఏ సమస్యలను తర్వగా పరిష్కరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధులను కాజేసింది ఏ రోడ్డులో ఒక తట్ట మట్టి వేసిన పాపాన పోలేదు . ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఎన్ఆర్‌జిస్ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ, ఎంపిడిఒ రాజేశ్వరి, తహశీల్దారు సుబ్బారెడ్డి, ఎంపిపి సాధినేని ప్రసన్నకుమారి, జడ్‌పిటిసి తుళ్లూరి వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలనలో నిస్తేజం

- డిఆర్‌సి తర్వాత ఏం జరుగుతోంది?
- సాదాసీదా కార్యక్రమాల్లో మంత్రులు,నేతలు



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

పాలనలో నిస్తేజమే కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి ఐదునెలలే కదా? అనే మాటతోనే కాలం గడుస్తుందా? నిధుల్లేక ఏ పనులు చేయలేకపోతున్నారా? అధికార యంత్రాం గంపై ఇంకా పట్టు సాధించలేని పరిస్థితి కొనసాగుతుందా? క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలకూ, అధికారులకూ మధ్య సఖ్యత, సమన్వయం బలపడిందా ?ఇలా అనేక ప్రశ్నలు, సందేహాలతో కూటమి పాలన నడుస్తుంది. పాలనలోనైతే వేగం మాత్రం కనిపించడం లేదు. ప్రజల్లో పాలనపై పెద్దగా వ్యతిరేకతనే కనిపించక పోయినా వారి ఆకాంక్షలకు తగ్గట్టుగా సాగడం లేదనే చర్చ మాత్రం వినిపిస్తోంది. ఐదు నెలలు గడిచింది. ఇంకా ఎక్కడో ఏమిటో తెలియని ఓ గ్యాప్ మాత్రం ఉంది. ఓటరు ఆశించిన కూటమిపాలనలో నూరు శాతం సక్సన్ అనేది ఎప్పటికి సాధ్యమన్నదే ప్రశ్న. గత ప్రభుత్వం హయాంలో నడిచిన ఖాతాల్లో డబ్బులు అనేవి ఇపుడు తగ్గాయి. పిన్నక్లకు తప్పమిగతా పథకాలకు పెద్దగా లేవు. ఉచిత సిలిండర్ పథకం ఒక్కటే ఆచరణలోకి వచ్చింది. మిగతా సూపర్‌సిక్స్ పతకాలు అమలులోకి రావాల్సి ఉంది.వాటికోసం ఎదురు చూపులు తప్పడం లేదు.సంక్షేమం ఆగిసాగుతోందన్న చర్చ ఉంది. అభివృద్ధి-సంక్షేమాన్ని రెండింటినీ సమాంతరంగా తీసుకుపోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నా ఆర్థిక పరిస్థితులు సహకరించడంలేదు. విద్యార్థులకు అమ్మఒడి, ప్రతి మహిళకూ రూ.1500 ఎప్పుడాఎ ప్పుడా అని ఎదురు చూస్తున్నారు. అధికారంలోకి రాగానే వెంటనే ఇవి పడతాయని ఆశపడ్డారు.మహిళల్లో నిరాశగానే ఉంది. వారిలోనూ ఏదో తెలియని అసంతృప్తి ఉన్నా బయటపడటం లేదు. కొంత కాలం చూద్దామనే ఉదాసీనతలోనే ఉన్నారు. ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడోనన్న సంశయనం ఉంది. ఏదో పథకం కింద ఖాతాల్లో పడేవి ఇంకా రాలేదే అన్న చర్చ గ్రామీణ మహిళల్లో ఉంది. ఫీజురీయింబర్స్‌మెంట్ తాలూకు బకాయిలు కాలేజీల నిర్వాహకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఫీజులు కట్టమని.విద్యార్థులపై ఒత్తిళ్ల పెంచారు. విద్యారంగం లోనూ ఆకాంక్షలు వడివడిగా తీరలేదంటున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం ఎండమావిగానే మారింది. ఈ రెండూ మెరుగుపడాల్సి ఉంది. మూతపడ్డ 250 ప్రాథమిక పాఠశాలలపై ఏ నిర్ణయం తీసు కోలేదు. జీవో నెం.117 రద్దుపై మీమాంస కొనసాగుతోంది. ఈనెలలో డిఆర్‌సి జరిగింది. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో సమస్యలు ఏకరువుపెట్టారు. అధికారులు తమ మాట వినడంలేదనే భావన ఎమ్మెల్యేలు ఇన్‌ఛార్జి మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అంటే పాలనలోనూ సమన్వయం లేదని వెల్లడవుతోంది. కలెక్టర్, ఎస్‌పిలకు మంత్రులు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే మాట వినాల్సిందేనన్నారు. యంత్రాంగానికి, నేతలకూ మధ్య ఇంకా గ్యాప్ ఉంది. పూర్తిస్థాయిలో అవగాహన లేదు. అధికారుల బదిలీల్లో జిల్లానేతల పాత్ర చాలా పరిమితంగా ఉంది. ఎంచుకున్న అధికారులను వేయలేదు. నేరుగా లోకేష్ షేషీ నుంచే నడిచాయి. దీంతో ఇక్కడ

▶ 2లో

సిపిఎం జిల్లా ప్రథమ మహాసభలకు ..

బాపట్ల ముస్తాబు

- నేడు ప్రదర్శన, బహిరంగ సభ
- రేపు జిల్లా మహాసభ

మహాసభల పోస్టర్

ప్రజాశక్తి - బాపట్ల

సిపిఎం బాటప్ల జిల్లా ప్రథమ మహాసభలు నవంబరు 30, డిశంబర్1 తేదీల్లో జరగనున్నాయి. అందుకు తగ్గట్లుగా బాపట్ల పట్టణం ముస్తాబైంది. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న మహాసభలు కావడంతో అత్యంత ప్రాధాన్యత సంత రించుకుంది. మహాసభల ప్రారంభం సందర్భంగా శనివారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తారు. అనంతరం పట్టణంలోని రథం బజారులో బహిరంగ జరగనుంది. పట్టణంలోని ఎమ్మెస్సార్ కల్యాణ మండపంలో పార్టీ జిల్లా మహాసభ ఆదివారం నిర్వహిస్తారు. 2022 ఏప్రిల్ 4న నూతనంగా బాపట్ల జిల్లా ఏర్పడిన అనంతరం తొలిసారిగా సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో జిల్లాలోని అనేక సమస్యలపై తీర్మానాలు చేస్తారు. ప్రధానంగా డెల్టా ప్రాంతంలో రైతులు కౌలు రైతుల సమస్యలు, ఉద్యాన పంటలలైన పూల తోటల సాగుపై ఆధారపడి జీవించే సన్న,చిన్నకారు రైతుల సమస్యల గురించి మహాసభలో చర్చిస్తారు. విదేశీ మార్గద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే మత్స్య సంపద కోసం అహర్నిశలు సముద్రంలో అటుపోట్లను ఎదుర్కొనే జాలర్ల సమస్యలపై తీర్మానం చేస్తారు. ఈపురుపాలెం స్టయిట్‌కట్, అడవి పల్లెపాలెం వద్ద మత్స్యకారులు పడవలు నిలుపుకునేందుకు జెట్టి నిర్మాణంపై తీర్మానం చేస్తారు. బాపట్లలో ఆటోనగర్ ఏర్పాటు, వాన్‌పిక్ భూములపై చర్చించనున్నారు. నిలిచిపోయిన బాపట్ల మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని, బాపట్ల ఉప్పర పాలెం రైల్వే గేటు వద్ద రాకపోకలకు ఆటంకం

▶ 2లో

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

1984 సంవత్సరం పిసి పల్లిలో వైద్యశాఖలో సాధారణ ఉద్యోగిగా చేరి 40 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో పనిచేసి అందరి మన్ననలు పొంది అటు ఉన్నతాధికారులతో గౌరవంగా ఉంటూ ఇటు క్రిందిస్థాయి ఉద్యోగులతో ప్రేమానురాగాలతో ఉంటూ.. అందరితో కలిసి మెలిసి ఉంటూ.. నేడు పదవీ విరమణ చేస్తున్న

కందుకూరి లక్ష్మి సుజాత గారు

శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ... ఒక వైపు విధి నిర్వహిస్తూ.. మరోవైపు సంసార బాధ్యతను కూడా అదే విధంగా నిర్వహించి పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్ది మంచికి మారుపేరుగా దానశీలిగా ఉన్న మా తల్లిగారు నేడు పదవీవిరమణ చేయు శుభ సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు...

రాచగుండ్ల లక్ష్మి నరసింహ చారి
రిటైర్డ్ ఎస్.ఎ. సోషల్ స్టడీస్

కందుకూరి లక్ష్మి సుజాత
సి.హెచ్.ఓ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి.సి.పల్లి

కుమారుడు - కోడలు
రాచగుండ్ల మల్యాద్రి సాయి కిరణ్ (ఆస్ట్రేలియా) - లక్ష్మీ సుష్మ ప్రియ
మనమరాలు లక్ష్మి సుశీరా

బావ గారు
రాచగుండ్ల శేష బ్రహ్మాచారి - రాచగుండ్ల సుధారాణి
రిటైర్డ్ జూనియర్ లెక్చరర్

మరిది గారు
రాచగుండ్ల శ్రీనివాసులు
ఎం.ఇ.ఓ.పి.సి.పల్లి

అల్లుడు : మంగళాపురం శివనగేష్ బాబు
ఎస్.డి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్.
కుమార్తె : లక్ష్మి స్రవంతి
మనమరాలు : శ్రీ హను దీపిక

అల్లుడు : కందుకూరి లోకేష్
సాఫ్ట్‌వేర్
కుమార్తె : లక్ష్మి సౌమ్య
మనమరాలు : లక్ష్మి ఇషిత

పాలనలో నిస్తేజం

(మొదటిపేజీ తరువాయి)

సమన్వయ లోపం పెరిగిందనే విశ్లేషణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ముఖ్యంగా సచివాలయ వ్యవస్థలో గత ప్రభుత్వ హయాంలో ఉన్న సిబ్బందే ఉన్నారు. వీరు కూడా మాట వినడంలేదనే చర్చ నడుస్తోంది. బదిలీల తోనే పూర్తిస్థాయి ప్రక్షాళన చేయాలనే ఆలోచనలో ఉన్నారు. నియోజకవర్గాల్లో వివిధ పనులకు సంబంధించిన ప్రతిపాదనలతో ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు పరిశీలిస్తే ఇప్పటి వరకూ సాదాసీదా కార్యక్రమాల్లోనే ఉన్నారు. వెలిగొండ ప్రాజెక్టును అందరూ సందర్శించారు. దానికి ఆశించినస్థాయిలో నిధులు తెచ్చేయత్నం ఫలించలేదు. రెండేళ్ళ గడువు పెట్టుకున్నారు. అందుకు కార్యాచరణ ఏమిటన్నదీ స్పష్టత లేదు. అసెంబ్లీ గళంలేదు. ప్రతిపక్షం దూరంగా ఉన్నందున అక్కడ అంతా ఏకపక్షమే అయింది. ఇక నేతల పనితీరును పరిశీలిస్తే మంత్రులు తమ బాధ్యతల్లో బిజీగానే ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ పనుల్లో బిజీగానే ఉన్నారు. ఇన్‌ఛార్జిమంత్రిగా రెండు జిల్లాలూ చూస్తున్నారు. అద్దంకి నియోజకవర్గంలోనూ వారానికి రెండు రోజులు గడుపుతున్నారు. మరో మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయస్వామి ఎక్కువ సమయం నియోజకవర్గానికే కేటాయిస్తున్నారు. తనశాఖ కార్యకలాపాలతోపాటు హాస్టళ్ల తనిఖీలకు ప్రాధాన్యత ఇచ్చారు. విశాఖ జిల్లాకు ఇన్‌ఛార్జిబాధ్యతల్లో ఉన్నారు. మంత్రులు ఇద్దరూ ఇప్పటి వరకు ఎలాంటి అవినీతి పేరు లేకుండా దూరంగానే ఉన్నారు. తెరచాటున కీలక అనుచరులు కొద్దిపాటి వ్యవహారాలకు పాల్పడుతున్నారనే చర్చ మాత్రం లేకపోలేదు. మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు మాత్రం ఏదో రూపంలో ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టారనే చర్చ ఉంది. గ్రానైట్, రేషన్‌బియ్యం, ఇసుక,గ్రావెల్, లిక్కర్ దుకాణాలు, పర్సంటేజీలు వంటివి ఇపుడు నేతలకు ఆదాయ మార్గాలుగా ఉన్నాయి.వీటిల్లో కొందరికి నేరుగా జోక్యం ఉంది. కొందరు ద్వితీయశ్రేణి నేతలకు అప్పగించారు. సిఎం చంద్రబాబు పదేపదే హెచ్చరికలు చేస్తున్నారు. అయినా క్షేత్రస్థాయిలో మాత్రం ఈ దందాలు ఆగలేదు. గత ప్రభుత్వంలో ఎలా నడిచాయో ఇప్పుడూ అలాగే కొనసాగుతున్నాయి.తేడా ఏమీలేదు. అపుడు వైసిపి.. ఇపుడు కూటమి. మిగతా దంతా సేమ్‌టుసేమ్ అన్న డైలాగ్ గుర్తుకు తెస్తున్నారు. ఏదేమైనా ఎన్నికలకు ముందు ప్రజలు ఏం ఆశించి కూటమి ప్రభుత్వానికి తిరుగులేని మెజార్టీలతో అందలం ఎక్కించారో అందుకు తగ్గట్టుగా పాలన సాగాల్సి ఉంది. వేగం పెరగాలి. అభివృద్ధి-సంక్షేమం సమాంతరంగా సాగాలి. అపుడే ప్రజల ఆకాంక్షలు తీరతాయి.

సిపిఎం జిల్లా ప్రథమ మహాసభలకు బాపట్ల ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా అండర్ పాస్ నిర్మించాలని, పట్టణంలో వివిధ కాలనీలు వర్షపు నీటితో ముంపునకు గురికాకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని, జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని తీర్మానాలు చేయనున్నారు. సూర్యలంకను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించాలని, మడ అడవులను రక్షించి, సముద్రతీరం కోతకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిజాంపట్నం, వాడరేవు పోర్టును త్వరగా నిర్మించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అర్హులైన పేదలందరికీ నివేశన స్థలాలు ఇచ్చి రూ.5 లక్షల రుణంతో పక్కా గృహం నిర్మించాలని, పూల సాగుకు అనువైన బాపట్ల నియోజకవర్గంలో కూరగాయలతో పాటు అలంకారం (డెకరేషన్) మొక్కలు, ఔషధ మొక్కలు పెంపకాన్ని చేట్టాలని, సన్న, చిన్న కారు రైతులను ప్రోత్సహించి ఉద్యానవన సాగుదారులుగా గుర్తించాలని, పూలు పెంపకం దారులకు గిట్టుబాటు ధర లభించే విధంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులు, పారిశ్రామిక రంగ కార్మికులకు కనీస వేతనాల సమస్యలపై సభలో తీర్మానం చేస్తారు. చేనేత రంగ సమస్యలపై చర్చించనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పనపై తీర్మానాలు చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య తెలిపారు.

మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆదరించండి

ప్రజాశక్తి-కనిగిరి

పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను, అమ్మే వస్తువులను కొనుగోలు చేసి వారు వ్యాపార రంగంలో ఎదిగేందుకు ప్రోత్సాహం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. శుక్రవారం స్థానిక పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ డానియేల్ జోసెఫ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు తోడ్పాటును అందిస్తోందన్నారు. మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఈ 'మెప్మా బజార్'ను ప్రతి నెల రెండు రోజులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ బయట మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే వస్తువులు లభిస్తాయని అన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించుకునేందుకు ఓఎన్‌డిసి యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలు ఈ మెప్మా బజార్‌లో వస్తువులు

మెప్మా బజార్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, కమిషనర్ డానియల్ జోసఫ్

కొనడం వలన తక్కువ ధరతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చుని, ప్రజలు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, సిహెచ్ నాగార్జున యాదవ్, మెప్మా సిబ్బంది రమణమ్మ, దీప్తి, హనీఫా, మిస్కిన్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

షరీఫ్‌ను కలిసిన పొదిలి నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

మైనారిటీ శాఖ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన ఎంఏ షరీఫ్‌ను కలిసిన నాయకులు

శుక్రవారం సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ సలహాదారులుగా ఎంఏ షరీఫ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పొదిలికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ నాయకులు షేక్ కపిల్ బాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ, రాష్ట్ర అధికార ప్రతినిధి, మైనార్టీ సెల్ నాయకులు షేక్ రసూల్ మొహమ్మద్, ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మోమిన్, రాష్ట్ర అధికార ప్రతినిధి, ముస్లిం మైనార్టీ సెల్ ముల్లా షబ్బీర్ బాషా, జిల్లా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దర్శి

దరిశి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విజయ బ్లడ్ బ్యాంకు వెల్ఫేర్ అసోసియేషన్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వి రమణ తెలిపారు. 25 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఈ రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉపయోగిస్తారని బ్లడ్ బ్యాంక్ అధ్యక్షులు వివి విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి సుజాత, వై వరలక్ష్మి, టి వెంకటేశ్వర్లు, డాక్టర్ జి వేణు, డాక్టర్ కె ప్రభుదాస్, డాక్టర్ కె నరేష్, డాక్టర్ జి హనుమంతరావు, అధ్యాపకులు, కె యోగి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి విజయ్ బ్లడ్ బ్యాంకు సహకరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కనిగిరి

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డు ఎన్‌టి కాశిరెడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ సమయపాలన పాటిస్తూ చిన్నపిల్లల పట్ల ప్రేమానురాగాలతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్తు లేక ఇబ్బంది పడుతున్నామని అంగన్‌వాడీ టీచర్ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దుర్గ, స్థానిక నాయకులు అంజయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపూడి

మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో రూ.15 లక్షల ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లను, సైడ్ కాలువల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్, పంచాయతీరాజ్ శాఖ జెఇ జాలయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాలయ్య మాట్లాడుతూ 55 మీటర్ల సిసి రోడ్డు, 260 మీటర్ల సైడ్ కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

COURT NOTICE (OR 21, R66)
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL (JUNIOR DIVISION), TENALI
E.P. 104/2024 IN O.S. 551/2023

Between :
Bollimuntha Naga Malleswari ... DHR
Vs
Bollimuntha Venkateswarlu .... JDR
To,
Bollimuntha Venkateswarlu, S/o Late Nagaiah, Business, R/o Kakarlamudi (V), Chadalawada P.O., Vemuru Mandal.

పై నెంబరు ఇ.పి.లో మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారానూ, పోస్టల్ ద్వారానూ నోటీసులు పంపినను కాలయాపన తీసుకొనక కాలయాపన చేసినందున పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది. 18-12-2024వ తేదీకి వాయిదా వున్నది. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టు మీరుగాని, మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున ఇ.పి. తీర్మానించబడును.

వాయిదా : 18-12-2024
తెనాలి.

ఆఫీస్ ఆఫ్ పేట పిచ్చయ్య
ఇట్లు
Shake Firoz Basha,
Peta Prathyusha,
Advocates, Tenali.
Cell : 9293052501

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా, ఒంగోలు ఫ్యామిలీ జడ్జీ వారి కోర్టులో
FC MC. NO.6/2024

Between:
షేక్ మస్తాన్ బీ మరియు ఇతరులు ...పిటిషనర్లు
వర్సెస్
షేక్ మీరావలి ... రెస్పాండెంట్
To.
షేక్ మీరావలి, S/O మస్తాన్ సాహెబ్,
డోర్ నెం. 1-182, మెయిన్ బజార్, రామాలయం వీధి, నాగంబొట్లపాలెం గ్రామం,
తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా..

పై నెంబరు MC లో రెస్పాండెంట్ అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీయుత కోర్టు వారి నుండి మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనియుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ నోటీసు జారీ చేయడమైనది. వాయిదా తేది 11.12.2024న ఉదయం 10.30లకు మీరు పై కోర్టు నకు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 11-12-2024

ఇట్లు
పి. వెంకటేశ్వర్లు,
షేక్. మొబీన,
న్యాయవాదులు, ఒంగోలు,
Cell No: 96409 73872

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) BAPATLA.
I.P.No. 16/2024.

Between:-
Vegiraju Narasimha Murthy Raju ...Petitioner
and
1. Bethalam Siva Kumari
2. Dandu Swami Raju
3. Bethalam Swathi
4. Bethalam Kishore
5. Manthena Vasavi
6. Danthuluri Narasaraju
7. P.Sri Ranga Raju
8. Vegiraju Vinod
9. Mudhunuri Narsamma
10. Rudhraraju Saradha
11. Manthena Prabavathi
12. Devisetti Masthan
13. Bethalam Satyanarayana Raju
14. Manthena Naga Raju.
15. Penumatcha Rama Krishnam Raju.
16. Bethalam Lakshmi
17. Bethalam Atchutarama Raju
18. Bethalam Venkata Narasaraju
19. Manthena Venkata Narasa Raju
20. Bethalam Prasada Raju
21. Bethalam Samba Raju
22. Bethalam Siva Krishna
23. Matari Srinivas
24. Vegesena Vijaya Lakshmi
25. Manthena Parvathi
26. Penumatcha Lakshmi Narasimha Swami
27. Bethalam Vamsi Krishna
28. Vegiraju Savithramma
29. Bethalam Lalitha
30. Manthena Nagaraju
31. Manthena Krishnam Raju
32. Manthena Venkata Satyanarayana Raju
33. Potturi Nagaraju
34. Manthena Rama Seetha
35. Kusampudi Sarangapani
36. Gogaraju Janaki
37. Manthena Hari Lakshmi
Advocate for the Petitioner.
38. Manthena Ranga Raju
39. Manthena Lakshmi Pathi Raju
40. Manthena Suryanarayana Raju
41. Pulugu Krishna Reddy
42. Penumathcha Atchutamba
43. Penumatcha Bhanu
44. Manthena Sujatha
45.Dandu Satyanarayana Raju
46. Mudunuri Krishnam Raju
47. Danthuluri Dasu Raju
48. Danthuluri Venkata Narasa Raju
49. Danthuluri Saraswathi
50. Amara Venkata Krishna Rao
51. Maturi Koteswara Rao
52. Mudunuri Seetha Devi
53. Mudunuri Siva Naga Raju
54. Totakura Raghavendra Raju
55. Bethalam Satyanarayana Raju
56. Lakkamraju Venkatapathi
57. Manthena Harsha Vardhana Raju
58. Tununguntla Indra Gupta
Advocate for the Petitioner.
59. Naidu Anand
60. Kusampudi Rakesh
61. Givvadhi Siva Sankar
62. Chintha Mogadaraiah
63. Gottipati Thrinadh.
64. Dandu Varalakshmi
65. Sagi Venkamma
66. Kusampudi Atchutha Naga Raju
67. Manthena Suryanarayana Raju
68. Kusampudi Deepa
69. Satyanarayanapuram, Villag.Account.
70. K.Soma Sekhar Varma
71. Manthena Kishnam Raju
72. Manthena Anji Raju
73. The Primary Agricultural Cooperative Society, Alluru, Rep. by its Secretary, Alluru Village, P.V.Palem Mandal, Bapatla District.
74. The Official Receiver, Guntur.

ఈ నెంబరు I.P. లో పిటిషనరు అయిన వేగిరాజు నరసింహమూర్తి రాజు బాకీలు తీర్చలేక ఆర్థిక స్తోమత దెబ్బతిని అప్పుల బాధలు భరించలేక దివాలా పిటిషన్ దాఖలు చేసుకొని ఉన్నారు. పిటిషనరుకు ఇంకా ఎవరైనా అప్పులు ఇచ్చి ఉన్న ఎడల కోర్టు వారి ఎదుట ది: 13 -11- 2024న ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.లేని యెడల పిటిషనరు కోరిన విధంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 13-11-2024.

ఇట్లు
పిటిషనర్ తరఫున న్యాయవాది
నల్లమోతు సుబ్బారావు
అడ్వకేట్ బాపట్ల.
సెల్:986633 1763.

ప్రజాశక్తి 3
శనివారం 30 నవంబరు 2024

ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

గిద్దలూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీలోని ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగు నీరందిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిద్దలూరు పట్టణానికి తాగునీరు అందించడానికి దగ్గరలో ఉన్న రాచర్ల మండలం రామన్న కతువా నుంచి నీరు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామన్న కతువా అయితే దగ్గరలో ఉందని, అదే దూపాడు అయితే 80 కిలోమీటర్లకు పైగా దూరం ఉందని ఖర్చు కూడా భారమవుతుందని తెలిపారు. అలాగే రానున్న వేసవిలో కూడా నీటి ఎద్దడి నివారించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గిద్దలూరుకి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే గిద్దలూరు నగర పంచాయతీని ఆదర్శమైన నగర పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి కౌన్సిలర్లు, నగర పంచాయతీ అధికారులు కూడా కృషి చేయాలని తెలిపారు. ఇటీవల పీఏసీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకట దాస్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా శాలువా పూలమలలతో సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకటదాస్, నగర పంచాయతీ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మాట్లాడుతున్న సాలెంరాజు

ప్రభుత్వ భూములను కాపాడాలి

ఎమ్మార్పీఎస్ నాయకుడు సాలెంరాజు

ప్రజాశక్తి-బేస్తవారిపేట

ఆక్రమణదారుల నుంచి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సాలెం రాజు శుక్రవారం డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా కంభంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేస్తవారిపేట మండలం చింతలపాలెం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 250/1లో 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమణదారుడు రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. 2020వ సంవత్సరంలో కొంతమంది వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు షాలెం రాజ్ ఆరోపించారు. ఈ ప్రభుత్వ భూమి ప్రజలకు ఉపయోగపడాలన్న తలంపుతో బేస్తవారిపేట ఎమ్మార్వోని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు ఆక్రమణలను అడ్డుకోవడంలో విఫలం చెందారని అసహనం వ్యక్తం చేశారు. అలానే ఆక్రమణలకు పాల్పడిన భూమిలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని చెప్పిన పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమ రిజిస్టర్ చేసిన అప్పటి సబ్ రిజిస్ట్రార్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు షాలెం రాజు అధికారులను డిమాండ్ చేశారు. బేస్తవారిపేట రెవెన్యూ అధికారులు కూడా మీనమేషాలు లెక్కిస్తున్నారని సబ్ కలెక్టర్‌కు సమర్పించిన అర్జీని ఆయనకు చేరవేయలేదని అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో పాటు ఎమ్మార్వో కూడా ఆక్రమణదారులకు వంత పాడారని వారందరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆక్రమించిన భూమిలో నిర్మాణాలు నిలిపివేయాలని చెప్పినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

ప్రభుత్వ ఖాజీగా హఫీజ్

ప్రజాశక్తి -రాచర్ల

రాచర్ల మండల ప్రభుత్వ ఖాజీగా షేక్ అబ్దుల్ హఫీజ్ ఎన్నికయ్యారు. హఫీజ్ రాచర్ల మసీదులో ఇమామ్‌గా పనిచేస్తున్నారు. ఖాజీగా ఎన్నికైన హఫీజ్ ముస్లిం మైనార్టీలకు అందాల్సిన ప్రభుత్వ సేవలను త్వరితగతిన అందేలా, వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఖాజీ హఫీజ్‌ను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, రాచర్ల మండల ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నేతలు అభినందించారు.

రహదారి సమస్యను పరిష్కరిస్తాం

సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్

తర్లుపాడు బీసీ కాలనీలో వివాదాస్పద స్థలం పరిశీలన

బీసీ కాలనీలో వేసిన కంచెను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడు బీసీ కాలనీలో నెలకొన్న రహదారి మరియు స్థలం సమస్యలకు నెలరోజుల్లో పరిష్కారం చూపుతామని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. రెవెన్యూ అధికారుల అవగాహన లోపంతో స్థానిక బీసీ కాలనీలో వివాదం చెరేగింది. ఈ సమస్యపై ప్రజాశక్తిలో మంగళవారం "రహదారికి పట్టా ఇచ్చారు" అనే కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ గురువారం రాత్రి బీసీ కాలనీలోని రహదారులను, రెవెన్యూ అధికారులు హద్దులు చూపించిన 44 సెంట్లు స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చారు. రహదారిలో కంచెను ఏర్పాటు చేయడంతో ఇదేమిటని ప్రశ్నించారు. కంచెను ఏర్పాటు చేసిన గోగు గాలెమ్మ, కుమారుడు వెంకటేశ్వర్లు సబ్ కలెక్టర్‌కు 1984లో భూ సేకరణలో భాగంగా సర్వేనెంబర్ 388/ఎ లో తమకు చెందిన 2.94 సెంట్ల భూమిలో 2.50 సెంట్ల ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, మిగిలిన 44 సెంట్లు భూమిని తమకు చూపించాని రెవెన్యూ అధికారులను అర్జీ సమర్పించగా, వారు ఈ హద్దులు చూపించారన్నారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు చూపించిన హద్దుల్లోనే తాను కంచెను ఏర్పాటు చేసుకున్నట్లు, ఆ భూమికి కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నట్లు సబ్ కలెక్టర్‌కు వివరించారు. కంచె ఏర్పాటు చేసిన స్థలంలో నివాసముంటున్న పోలేబోయిన వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, అనురాధలు గతంలో రెవెన్యూ అధికారులు మాకు ఇంటి పట్టాలు మంజూరు చేశారని, పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారని, దానిపై కోర్టుకు వెళ్లగా హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ప్రస్తుతం స్టేటస్ కో ఉందని వివరించారు. కాలనీవాసులు కొందరు మాకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు దారి చూపించాలని సబ్ కలెక్టర్ వేడుకున్నారు. ఇరువైపులా వాదనలు విన్న సబ్ కలెక్టర్ ఎమ్మార్వో విజయ భాస్కర్, సర్వేయర్ వెంకటరెడ్డి నన్ను పిలిచి ఆ భూమి పూర్తి వివరాలను గూర్చి అర్ధరాత్రి వరకు ఉండి ఆరా తీశారు. 1985 లేఔట్ ప్రకారం గోగు వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి హద్దులు చూపించినట్లు తెలిపారు. అదే లేఅవుట్ లో రహదారి ఉంది కదా అని సబ్‌కలెక్టర్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అనంతరం కంచె వేసిన వెంకటేశ్వర్లుకు ప్రస్తుతం ఇంజక్షన్ ఆర్డర్ పెండింగ్ ఉన్నదని, ఈ సమస్యను పున పరిశీలించి నెల రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని సబ్‌కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. రహదారుల వేసిన కంచెను తొలగించాలని ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర వైద్య బృందం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల కేంద్రమైన మద్దిపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ సందర్శించారు. జిల్లాలోని ప్రాథమిక వైద్యశాలల్లో ప్రసవాలు జరగకపోవటానికి గల కారణాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. అనంతరం ప్రసవాల గది, లేబరేటరీ నర్స్ స్టేషన్, ఫార్మసీ, వార్డులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వారిలో స్టేట్ ఐటీ కన్సల్టెంట్ ఆర్ వెంకటేష్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ కిల్కారి, ఎల్.రాజు, డిపిఎంఓ డాక్టర్ వాణిశ్రీ, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, డీపీవో సుబ్బలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఆనందమోహన్, శ్రావణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

జామాయిల్ పంట సాగు చేయొద్దని వినతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం దళిత కాలనీని ఆనుకొని ఉన్న పొలంలో జామాయిల్ పంటను సాగు చేయవద్దని కాలనీవాసులు తహశీల్దార్ టి.రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీకి పక్కనే జామాయిల్ వేయడం ద్వారా నీటి ఎద్దడి వస్తుందని ఆయనకి వివరించారు. పొలంలో జామాయిల్ తప్ప మరో ఏ పంటైన వేసుకునే విధంగా సహకరించాలని కోరారు. తహశీల్దార్ టి.రవి మాట్లాడుతూ ఆయన పొలంలో ఆయనకు ఇష్టమైన పంట వేసుకునే అధికారం ఉంటుందని, అయితే సమస్య ఉండడం ద్వారా ఆయనతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని వివరించారు. వెంటనే ఊళ్ళపాలెం వీఆర్వోతో ఫోన్లో మాట్లాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

రిజిస్టర్‌లో ముందుగానే సంతకాలు చేసిన దృశ్యం

త్రిపురాంతకం మండలంలో గ్రామ సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. శుక్రవారం ఉదయం 11 గంటలు దాటినప్పటికీ ఒకరిద్దరు తప్ప మిగతా వారు విధులకు హాజరు కాలేదు. ఆర్బీకే వద్ద ఈ-పంట అప్లికేషన్లు ఇవ్వడానికి వచ్చేనెల 15వ తేదీ లోపల నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు కానీ సచివాలయ ఉద్యోగులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక మీకోసం నిర్వహించాల్సి ఉన్నా ఉద్యోగులు మాత్రం అందుబాటులో ఉండటం లేదని విమర్శలు ఉన్నాయి. గ్రామాల నుంచి సచివాలయాలకు వస్తే ఇక్కడ మాత్రం ఉద్యోగులు లేకపోవడంతో సమస్య పరిష్కారం కాక వెను తిరగాల్సి వస్తుంది. కొత్త అణా సముద్రం సచివాలయంలో ఒక ఉద్యోగి ఏకంగా ఈనెల 30వ తేదీ హాజరు కూడా రిజిస్టర్‌లో వేసివుండటం గమనార్హం. మిగతా ఉద్యోగులు నాలుగైదు రోజులు కూడా సంతకాలు పెట్టకపోవడం కనిపించింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పర్యవేక్షించి సచివాలయాలను గాడిలో పెట్టాల్సి ఉంది. ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని అనంతవరం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కసుకుర్తి అంజయ్యను పట్టుకొని అతని వద్ద నుంచి 5 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ టంగుటూరు మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కొమరోలు

సభ్యత్వ నమోదు చేయిస్తున్న హాసీనా

కొమరోలు మండలంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల మైనార్టీ నాయకురాలు షేక్ హసీనా హనుమంతారాయుని పల్లిలో శుక్రవారం టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి సభ్యత్వానికి ముందుకు వచ్చిన పేదవారికి ఆమె తన సొంత నిధులతో 164 సభ్యత్వాలు చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలు ఎవరైనా టిడిపి సభ్యత్వం పొందుటకు ముందుకు వస్తే వారికి కూడా ఉచితంగా సభ్యత్వాలు ఇస్తామన్నారు.

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని పెద్దగంజాంకు చెందిన మూడేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన 55ఏళ్ల వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడ్డట్లు కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ రమేష్ శుక్రవారం తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఎస్ఐ మహేంద్ర

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్లో సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువు మీద శ్రద్ధ చూపాలని చెప్పాలన్నారు. విద్యార్థి దశ నుంచి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి స్వాములు పాల్గొన్నారు.

నేడు బాపట్లలో సిపిఎం బహిరంగ సభ

ప్రజాశక్తి - కొల్లూరు

బాపట్లలో నవంబర్ 30న జరిగే సిపిఎం బహి రంగ సభకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఎం మండల కార్యదర్శి వేము లపల్లి వెంకట రామయ్య కోరారు. బాపట్ల పట్టణం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రదర్శన బయలుదేరి రథం సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, డి రమాదేవి, జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య పాల్గొంటారని తెలిపారు. కావున సిపిఎం కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

ప్రాంతీయ వ్యాయామ విద్య సంచాలకులు మహబూబ్ బాషా

వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష

ప్రజాశక్తి - చెరుకుపల్లి

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి అత్యుత్తమ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ప్రాంతీయ వ్యాయామ విద్య సంచాలకులు మహబూబ్ బాషా అన్నారు. స్తానిక జెడ్పి ఉన్నత పాఠశాల్లో రేపల్లె నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆసక్తి, నైపుణ్యతపై వ్యాయామ ఉపాధ్యాయులు దృష్టి సారించి మేలైన రంగాలను ఎన్నుకొని క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా, క్రీడల్లో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన పలువురికి శాసన సభ్యులకు నక్కా ఆనందబాబు సిఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. కొల్లూరు మండలం చినపులివర్రు గ్రామానికి చెందిన గుర్రం మాధవి లక్ష్మి కి రు.1,09,666, పోతార్లంక గ్రామానికి చెందిన సిరిమామిళ్ళ కాళేశ్వరరావు కు రూ.40వేలు, ఈపురు గ్రామానికి చెందిన కనపర్తి ప్రసన్న కుమారికి రూ.35వేలు, వేమూరు గ్రామానికి చెందిన బలగాని శ్రీనివాసరావుకు రు.20,166 చొప్పున మంజూరు కాగా మొత్తం రూ.2,04,826 వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో అందజేశారు.

గొల్లపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని ఇంకొల్లు పంచాయతి శివారు గ్రామమైన గొల్లపాలెంలో వెలిగండ్ల సుబ్బరావమ్మ (90) శుక్రవారం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులు నేత్రాలను శంకర్ నేత్రవైద్యశాలకు దానం చేశారు. రోటరీ క్లబ్ అవయవ నేత్రదాన కమిటీ ఆధ్వర్యంలో దానం చేశారు. ఆమె కుమారులు వెంకట్రావు శ్రీనివాసరావు, హనుమంతరావు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నేత్రాల కార్నియాను శంకర్ కంటి వైద్యశాల వైద్యులు సేకరించారు. సోమపల్లి రామ్మోహన్రావు, జట్టి స్వామి అభినందించారు

సుబ్బరావమ్మ (90)

పారిశ్రామిక వేత్త విక్రం నారాయణ సేవలు అభినందనీయం

సినీ నటుడు అజయ్ ఘోష్ ప్రశంసలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

చిన్నగంజాం మండలంలోని గొనసపూడి గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు చేస్తున్న సేవలు అభినందనీయమని సినీ నటుడు అజయ్ ఘోష్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన విక్రం నారాయణరావు తన కుటుంబం తరుపున గ్రామ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను అజయ్ఘోష్ స్వయంగా శుక్రవారం పరిశీలించారు. తనకు విక్రం నారాయణరావు చేస్తున్న సేవలను గురించి పలువురు చెబితే గ్రామం అభివృద్ధిచూడాలని వచ్చినట్లు తెలిపారు. గ్రామ స్వచ్ఛత కోసం మరుగుదొడ్లను ఏర్పాటు చేయటం గురించి అడిగి తెలుసుకున్నారు. మల విసర్జన లేని గ్రామంగా అభివృద్ధి చేయుట కోసం అతను చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. మొక్కలు పెంచడం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడమే కాకుండా పర్యవేక్షణ కొరకు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమైన విషయం అన్నారు. పేదలు, వృద్ధులకు అన్నదానం ఆశ్రయం, పేరిట నిత్య అన్నదాన అమృతం అనే ఆశ్రమం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు.

గ్రామంలో పరిశీలిస్తున్న సినీనటులు అజయ్ ఘోష్

ఆహారం కోసం ఆశ్రమానికి రాలేని వృద్ధులకు నేరుగా గృహాల వద్దకు వెళ్లి భోజనం అందించడం, మరొక గొప్ప విషయమని కొనియాడారు. ధనిక భారత్‌ను ఏర్పాటు చేయటం గురించి గ్రామంలో చర్చలో పలువురు మేధావులతో సభ నిర్వహించి చర్చ పెట్టడంతో పాటు దానిని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్న విషయం గురించి తెలుసుకొని ప్రశంసించారు. పారిశ్రామికవేత్తగా ఆర్థికంగా ఎదిగినప్పటికీ స్వగ్రామంపై మక్కువతో సేవా కార్యక్రమాలు చేయటం గర్వనీయమని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి విషయంలో రాజకీయంగా పలు అభిప్రాయాలు ఉంటాయని, ఏమైనాప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం తపించే ఇలాంటి వ్యక్తికి లండన్ వేదికగా వ్యాపార అవార్డు ప్రశంసా పత్రాలు అందటం గొప్ప విషయం అన్నారు. ఆర్థికంగా ఎదిగిన వారు ఎక్కడ ఉన్నప్పటికీ, వ్యాపారాలు చేస్తూ ఉన్నప్పటికీ స్వగ్రామాల అభివృద్ధికి కృషి చేయటం కొరకు విక్రం నారాయణరావు లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట సినీ డైరెక్టర్ సాంబశివరావు, నార్నే సత్యనారాయణ, మందాటి వెంకట్రావు, వంకాయలపాటి అంజిబాబు, దివికోలు రాము, దావులూరి రమేష్ బాబు, బత్తుల సుబ్బారావు ఉన్నారు. శివాలయాన్ని సందర్శించిన అజయ్ ఘోష్ మండలంలోని గొనసపూడిలోని శైవ క్షేత్రమైన శివాలయం అతి పురాతనమైనదని సినీ నటుడు అజయ్ గోష్ అన్నారు. దాదాపు 1500 సంవత్సరాల క్రితం రాణి రుద్రమదేవి తండ్రైన వెంకటపతి రాయల్ నిర్మించినట్లు తెలిసిందని తెలిపారు. ఈ ఆలయం చరిత్రను తల మిత్రులు చెప్పగా తెలుసుకొని సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు అర్చక స్వామిని అడిగి ఆలయ విశేషాలను తెలుసుకున్నారు.

ఉత్తమ పశువైద్యుడికి సన్మానం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కృత్రిమ గర్భధారణ ద్వారా ఒంగోలు జాతి అభివృద్ధికి కృషిచేసి అరుదైన ఘనత సాధించిన పశువైద్యనిపుణులు డాక్టర్ ఎం సోమశేఖర్ అని రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని బొల్లాపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు, ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఒంగోలు జాతి గిత్తలు అంతరించి పోకుండా కృత్రిమ గర్భధారణ ప్రక్రియ ద్వారా బొల్లాపల్లి గ్రామంలోని నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఒంగోలు జాతి గిత్తకు బీజం పోసిన పశువైద్యులు డాక్టర్ సోమశేఖర్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సన్మాన సభలో పాల్గొన్న బాపట్ల జిల్లా డిఏహెచ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి వేణుగోపాల్, మార్టూరు ఎడిఎ డాక్టర్ టివి నరసింహారావు, సోమశేఖర్ కృషిని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంఎం మాధవి లత, సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, రైతు సంఘం నాయకులు ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సోమశేఖర్‌ను సన్మానిస్తున్న రైతు సంఘం నేతలు

మాట్లాడుతున్న నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - నగరం

నిరుద్యోగ సమస్య తగ్గించేందుకు, గ్రామాల్లో జీవనోపాధి అవకాశాలను పెంచేందుకు పరిశ్రమలశాఖ నవంబర్ 29 నుండి ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక సర్వే నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఎంఎస్ఎంఇ స్థాపనకు అనువైన సమాచారం సేకరించి, పరిశ్రమల ఏర్పాటుకు మార్గదర్శనం చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్య ద్వారా గ్రామీణ నిరుద్యోగ సమస్యను తగ్గించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సర్వే ముగిసిన తర్వాత ప్రభుత్వం అందించిన నివేదిక ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడతారని వివరించారు. సర్వే ద్వారా గ్రామాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం లక్ష్యంగా ఉందని తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగుదేశం సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు, భరోసా ఉంటాయని టిడిపి నాయకులు వీరవల్లి శివరామకృష్ణ అన్నారు. ఎన్‌టిఆర్ తరువాత చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాలు పొందుతున్నారని అన్నారు. ఇప్పటికే 70లక్షల సభ్యత్వంతో బలమైన పార్టీగా ఎదిగిందని అన్నారు. ప్రతి కార్యకర్త చెల్లించిన సభ్యత్వ రుసుం తిరిగి కార్యకర్తలకు లబ్ది చేకూరే విధంగా యువనేత లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. చనిపోయిన కార్యకర్తలకు గతంలో ఇచ్చిన రూ.2లక్షల పరిహారం రూ.5లక్షలకు పెంచారని తెలిపారు. సభ్యత్వం కార్యకర్తలకు కొండంత భరోసా కల్పిస్తుందని అన్నారు. సాధారణ మరణం సంభవించినా మట్టి ఖర్చుల కింద రూ.10వేలు అందిస్తుందన్నారు. డిసెంబర్ 2లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని అన్నారు.

వీరవల్లి శివరామకృష్ణ

వర్షంతో అన్నదాత ఆందోళన

ప్రజాశక్తి - వేమూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా శుక్రవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఈపాటికే హార్వెస్టర్ల ద్వారా వరి కోతలు చేపట్టి రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆర పోసుకుంటూ ఉండగా వర్షం రావటంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు పరదాలు కప్పుకునే పనిలో నిమగ్నం అయ్యారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు గత రెండు రోజుల నుండి వరి కోతలు నిలుపుదల చేశారు. ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి ఏట తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. వర్షాలు అధికమైతే చేతికందే పంట నీటి పాలు అవుతుందేమోననే దృక్పథంతో హార్వెస్టర్లు వినియోగించుకొని పండిన ధాన్యాన్ని బయటకు తరలించుకుందామనే ఆశతో హార్వెస్టర్‌తో కోతలు కోయించామనే ఆదాయాన్ని పొందలేకపోయారు. సకాలంలో పారపెట్టి ఇంటికి తరలించుకునేందుకు అవకాశం లేకుండా వర్షాలు రావడంతో గింజ తడిసిపోయి మొలకెత్తి ప్రమాదం ఉందని భయాందోళనకు గురవుతున్నారు. డిసెంబర్ 2వరకు వాతావరణం ఇదే రీతిలో ఉంటే ఈపాటికే కోత కోసిన రైతులు ధాన్యం వర్షాలకు తడవకపోయిన పరల కింద రోజుల తరబడి నీళ్లు ఉంటే గింజ మొలకెత్తటమే కాక

ధాన్యంపై పరదాలు కప్పుతున్న రైతులు

రంగు మారి నాణ్యత కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం పచ్చిధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కృష్ణానదికి వచ్చిన వరదలతో నష్టం నుండి తేరుకుని సాగు చేసినప్పటికీ తాజా వర్షాలతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతం ఎంతున్నా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. సాగు చేసే సమయంలో నీటి కోసం ఇబ్బందులు పడుతూ పండించిన పంట ఇంటికి చేరే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు 'సాంస్కృతిక' పోటీలు

ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థినీ, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు తెలిపారు. ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించ చనున్న సాంస్కృతిక కార్యక్రమాల పోటీల వివరాల గురించి శుక్రవారం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో 2025 జనవరి 18 నుంచి 31 వరకూ నాటకోత్సవాలు జరగనున్నాయన్నారు. ఇందులో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళాపరిషత్ సూచించిన ఏడు అంశాలలో ఏవేని నాలుగు అంశాలు తగ్గకుండా ప్రదర్శన ఉండాలన్నారు. ప్రదర్శన వివరాలను ముందుగా 8297312111 నెంబర్‌కు వాట్సప్ ద్వారా డిసెంబర్ 15 లోపు పంపాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సమాచారం పంపించామన్నారు. ఎంపిక ప్రదర్శనలు కళాపరిషత్ వేదికపై విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. రెండు పాఠశాలలు 30 నిమిషాలు సమయము ప్రదర్శన చేయాల్సి ఉంటుందన్నారు. ఎంపిక చేసిన ప్రదర్శనలను కళాపరిషత్ వేదికపై ప్రదర్శించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల కన్వీనర్ ఈపూరు శివప్రసాద్ మాట్లాడుతూ పోటీల్లో ప్రథమ,ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.20 వేలు, 15 వేలు, 10 వేలు నగదు బహుమతులు అంద జేస్తామన్నారు. ప్రదర్శనకి ఎంపికైన పాఠశాలలకు ప్రదర్శనా పారితోషకం రూ.5000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కళాపరిషత్ సభ్యులు అన్నమనేని ప్రసాద్, ఈదర గౌతం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈదర హరిబాబు

ప్రభుత్వ కార్యాలయాల నుంచి పన్నులు వసూలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల నుంచి పన్నులు వసూలు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కార్పొరేషన్‌లో 300 ప్రభుత్వ భవనాలకు సంబంధించి 2022 నుంచి పన్నులు వసూలులో చేస్తున్న అలసత్వం కారణంగా రూ.40 కోట్ల మేర బకాయిలు పేరుకు పోయాయన్నారు. గత 3 సంవత్స రాలుగా పన్నులు వసూలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. పన్నులు రూ.15 కోట్లు, వడ్డీ రూ.25 కోట్లు మొత్తం రూ.40 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి రూ.6.85 కోట్లు, ఎస్‌పి కార్యాలయం నుంచి రూ.3.53 కోట్లు, డిఆర్‌డిఎ నుంచి 3.19 కోట్లు, ఎన్ఎస్‌పి కార్యాలయం నుంచి రూ.1.17 కోట్లు, బీసీ కార్పొరేషన్ కార్యాలయం నుంచి రూ.1.65 కోట్లు, జిల్లా పరిషత్ నుంచి రూ. 4.35 కోట్లు, రిమ్స్ భవనాల నుంచి రూ. 1.15 కోట్లు, కోర్టు భవనాల నుంచి రూ. 80 లక్షలు, జిల్లా నీటియాజమాన్య సంస్థ కార్యాలయం నుంచి రూ.80 లక్షల కలిపి మొత్తం 40 కోట్ల పన్నులు చెల్లించాలన్నారు. నివాస గృహాల యజమానుల నుంచి ముక్కుపిండి వసూళ్లు చేస్తున్న నగరపాలక సంస్థ ప్రభుత్వ శాఖల నుంచి వసూలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నగరంలో అసెస్మెంట్లు 67వేలు ఉన్నాయని, ఇందులో రెసిడెన్షియల్ 35,402, నాన్ రెసిడెన్షియల్ 7వేలు, పార్టీలు, నాన్ పార్టీలు 4,720 వరకు ఉండగా వాటికి సంబంధించి రూ.22 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. .దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించి రూ.4.5 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. నగరంలో 26,481 గృహలకు తాగునీటి కుళాయిలు ఉన్నాయన్నారు. పాత బకాయిలు మొత్తం కలిపి రూ.10 కోట్ల మేర నీటి పన్నులు వసూలు చేయాలన్నారు. వీటిలో అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సంస్థలు, గృహలు ఉన్నాయని, వీటి నుంచి బకాయిలు వసూలు చేయాలన్నారు. పన్నులు వసూలు చేయకపోవటంతో కార్మికుల జీతాలు నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయన్నారు. అభివృద్ధి పనులు, విద్యుత్ బకాయిలు, పార్కుల నిర్వహణ, పారిశుద్ధ్యం మెరుగుదల, కాంట్రాక్ట్ కార్మికుల జీతాల చెల్లింపు లాంటి ఆర్థికపరమైన వాటికి వీటిని వినియోగించుకోవాలన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ, రెవెన్యూ విభాగం సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ చేసి పన్నులు వసూలు చేయాలని చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ఎంపీ చొరవతో ప్రత్యేక రైళ్లు నిలుపుదల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చొరవతో ఒంగోలులో రెండు ప్రత్యేక రైళ్లు నిలుపుదలకు కేంద్ర రైల్వే శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఇటీవల కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని పలు రైల్వే స్టేషన్ లలో రైళ్ల నిలుపుదల కోసం విజ్ఞప్తి చేశారు. 02121-02122 (జబల్పూర్ - మదురై వయా ఒంగోలు), 04717-04718 (తిరుపతి - జైపూర్ వయా ఒంగోలు) ప్రత్యేక రైళ్లను ఒంగోలు రైల్వే స్టేషన్‌లో నిలిపేందుకు కేంద్ర రైల్వే శాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బీసీ సామాజిక వర్గంలోని అన్ని కులాలకు రాయితీపై రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులోబీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాయితీ రుణాలపై బీసీ సంఘ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. అధునాతన పనిముట్లు, పరికరాలు అందించేందుకు వారికి ఉపయోగపడే యూనిట్లను ఎంపిక చేసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం 2,875 మందికి పైగా రాయితీ రుణాలను మంజూరు చేయటానికి రూ.47.60 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 52 రకాల యూనిట్లు ఏర్పాటుకు నివేదిక రూపొందించామన్నారు. బీసీల అభ్యున్నతి కోసం నూతన యూనిట్లు ఏర్పాటుకు కులాల వారీగా సూచనలు, సలహాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. 2025 జనవరి 15 లోపు రాయితీ రుణాలు పొందటానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన యువతకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. బీసీల అభ్యున్నతికి కేటాయించిన నిధులు అర్హులైన వారికి రాయితీపై రుణాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, కార్యదర్శి మారం రవికుమార్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర వ్యాప్తంగా 68 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల కెఆర్‌సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎస్.లావణ్య, బాపట్ల సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసిగా ఈతకోట మురళి నియమితులయ్యారు. ప్రకాశం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిగా జె.పార్థసారథి, ఒంగోలు జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా కె.అద్దయ్య నియ మితులయ్యారు.

కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళలకు కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 7నుంచి జనవరి 5 వరకూ 30 రోజుల పాటు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు 9573363141 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

'భారత్ నెట్' నిర్వహణపై ఎంపీ మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ పథకం నిర్వహణ, గత ఐదేళ్లలో కేటాయించిన, వినియోగించిన నిధులు, లబ్ధిదారులు, ప్రజల అవగాహనకు చేస్తున్న ప్రచార కార్యక్రమాలపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానమిస్తూ గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో సరసమైన ధరలకు హైస్పీడ్ ఇంటర్నెట్ బ్రాడ్ బాండ్ సదుపాయం అందించడం భారత్ నెట్ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. హైస్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్ధంగా వున్న గ్రామ పంచాయతీలు దేశం మొత్తంలో 2,14,283 ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 12,955, ప్రకాశం జిల్లాలో 718 ఉన్నాయని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 1,339.31 కోట్లు నిధులు విడుదల అయినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 2024 అక్టోబర్ 24 నాటికి దేశం మొత్తంలో 32,68,829 మంది లబ్ది పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 93,216, ప్రకాశం జిల్లాలో 4,816 మంది లబ్ది పొందారని తెలిపారు. ప్రజల అవగాహన పెంపుకు, భారత్ నెట్ వినియోగంపై డిజిటల్ భారత్ నిధి, బిఎస్ఎన్ఎల్ అన్ని చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ఒడ్డుకు చేరిన వలలు, బోట్లు

ఎగసి పడుతున్న అలలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంగాళాఖాతం ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సముద్రంలో అలలు ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తీవ్ర ప్రభావం చూపుతుంది. అలల తాకిడి కారణంగా మత్స్యకారులు వేట వెళ్లలేదు. వాయుగుండం తుఫానుగా మారి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మత్స్యకారులు వలలు, బోట్లను ఒడ్డుకు చేర్చుకున్నారు. శింగరాయకొండ మండలం పాకల, ఊళ్ల పాలెం గ్రామాల్లోని మత్స్యకార గ్రామాల మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వలలు,బోట్లు ఒడ్డుకు చేర్చుకొని ఇంటి వద్దే ఉన్నారు.

అంతర్జాతీయ వైద్య సదస్సులో...

ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులకు ప్రశంసలు

హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ పి.రమేష్ బాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ)

ఇటీవల లండన్‌లో నిర్వహించిన పిసిఆర్ లండన్ వాల్వ్ అంతర్జాతీయ వైద్య సదస్సులో తమ వైద్యులకు గౌరవం దక్కినట్లు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.రమేష్‌బాబు తెలిపారు. నగరంలోని రమేష్ హాస్పిటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రమేష్ బాబు మాట్లాడారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ట్రాన్స్ కేథటర్ వాల్వ్‌రీప్లేస్మెంట్ విధానంలో గుండె కవాటాలను మార్చవచ్చని తెలిపారు. ఈ మినిమల్ ఇన్వేజివ్ ప్రక్రియతో తక్కువ రిస్క్‌తో వేగంగా కోలుకోవడం సాధ్యమ వుతుందన్నారు. ఈనెల 26న లండన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ వైద్య సదస్సులో రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజా రమేష్ పాల్గొని తీవ్ర లెఫ్ట్ వెంట్రికులర్ డిస్ ఫంక్షనల్ ఉన్న రోగికి అయోటిక్ కవాట మార్పిడిని విజయవంతంగా నిర్వహించిన విధానాన్ని వివరించి సదస్సుకు హాజరైన సభ్యుల నుంచి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా టావి, మెట్రా క్లిప్ చికిత్సలను తమ హాస్పిటల్ విజయవంతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 30 మందికిపైగా రోగులకు అయోటిక్ లేదా మైట్రల్ కవాటాలను శస్త్ర చికిత్స అవసరం లేకుండా ట్రాన్స్ క్యాథటర్ వాల్వ్ రీప్లేస్మెంట్ విధానంలో విజయవంతంగా మార్చు చేసినట్లు తెలిపారు. తద్వారా తమ హాస్పిటల్ అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. అత్యుత్తమ అధునాతన గుండె వైద్య సేవలను అందించడంలో రమేష్ హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ ప్రగతిలో తమ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ వైద్య బృందం కీలకపాత్ర పోషించిందన్నారు. తమ బృందం నైపుణ్యం, కృషితోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్య బృందాన్ని డాక్టర్ రమేష్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ భాస్కర్ నాయుడు, డాక్టర్ జి.కృష్ణమోహన్, డాక్టర్ సోమనాథ్, డాక్టర్ రామ మనోహర్, డాక్టర్ మధు కృష్ణ, డాక్టర్ చంద్ర మౌళి, డాక్టర్ షాహనాజ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నాదెళ్ల గిరిబాబు పాల్గొన్నారు.

వైద్యులను అభినందిస్తున్న ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ పి.రమేష్‌బాబు

వైసిపి నాయకులు, కార్యకర్తలతో అశోక్ బాబు

చింతమోటులో అశోక్‌బాబు పర్యటన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు స్వయంగా గ్రామాలు సందర్శిస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలో చింతమోటు గ్రామంలో గ్రామ కమిటీని నియామకం చేశారు. వైసిపి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి దావులూరి వెంకట లలిత కుమారి, సర్పంచ్ గుమ్మడి శంకరరావు, వైసిపి మాజీ కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, వాసు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

సమాజంలోని పౌరులందరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెనుమూడి గ్రామ శివారు రావి అనంతవరంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన హక్కులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, నిమ్న జాతుల వారిని కించపరిచే విధంగా ప్రవర్తించడం చట్టప్రకారం నేరమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంటరానితనం నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివక్ష లేకుండా ప్రజలు కలిసి మెలిసి జీవించాలని, సమానత్వంతో మెలగాలని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు స్నేహభావంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, విఆర్ఒలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

అంగన్‌వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడి అసోసియేషన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అంగన్‌వాడి సమ్మెలో మద్దతు తెలియజేసిన తెలుగుదేశం నేడు అధికారంలోకి వచ్చిందని అన్నారు. అప్పట్లో అంగన్వాడిలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలైన అంగన్‌వాడీలకు పెంచుతామన్న జీతాలు ఇంతవరకు పెంచలేదని అన్నారు. హామీలు నెరవేర్చకపోతే గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కెఎల్‌డి ప్రసాద్, ముస్తఫా, కోటేశ్వరమ్మ, ఎస్తేరురాణి, శ్రీలక్ష్మి, చంద్రలీల, పద్మ, నారాయణమ్మ, రమాదేవి, ఖాదర్ భాషా, కొండయ్య పాల్గొన్నారు.

రాజకీయ నాయకుడిలాగా వ్యవహరిస్తే కుదరదు...

- చీరాల కమిషనర్‌ను హెచ్చరించిన ఛైర్మన్ జంజనం
- విగ్రహాల ఏర్పాటు విషయమై కౌన్సిల్‌లో రచ్చ
- అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు

కౌన్సిల్ సమావేశంలో కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న ఛైర్మన్ జంజనం శ్రీనివానరావు

ప్రజాశక్తి - చీరాల, బాపట్ల జిల్లా

రాజకీయ నాయకుడిలాగా వ్యవహరిస్తే కుదరదని చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌ను పురపాలక సంఘ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు హెచ్చరించారు. చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అజెండాలో అంశాలు పెట్టే విషయమై కౌన్సిలర్లు,ఛైర్మన్ సూచిస్తున్న ప్రతిపాదనలను పరిగణన లోకి తీసుకోకుండా కమీషనర్ ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఛైర్మన్ తప్పు పట్టారు. చీరాలలో రాజకీయంగా ఎవరు ఏపార్టిలో ఉన్నా తామంతా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఒక్కటిగానే ఉంటామని ప్రజల అభీష్టం మేరకు నడుచుకుంటామన్నారు. స్నేహపూరిత వాతావరణంలో జరగాల్సిన కౌన్సిల్ సమావేశం కమీషనర్ వ్యవహార ధోరణి కారణంగా వివాదాల మధ్య సాగుతుందన్నారు.ఇక్కడ అందరం కలసిమెలిసి ఉంటాం మీరు మామధ్య గొడవలు పెట్టొద్దు అని ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు కమీషనర్ రషీద్‌కు స్పష్టం చేశారు.

చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ అనుమతి కోరుతూ మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు లేఖ ఇచ్చారు.ముస్లిం సోదరులు కొందరు మాజీ రాష్టపతి అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు లేఖ ఇచ్చారు.కాని మున్సిపల్ కమీషనర్ శుక్రవారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశం అజెండాలో సదరు రెండు అంశాలను చేర్చలేదు.ఈ విషయం గురించి తెలుసుకున్న డాక్టర్ పాలేటి గురువారం కమిషనర్, ఛైర్మన్‌లను కలసి మరలా విజ్ఞప్తి చేసి టేబుల్ అంశంగా కౌన్సిల్‌లో పెట్టమని కోరారు.ఛైర్మన్ కూడా ఇదే విషయాన్ని కమిషనర్‌కు చెప్పారు.కాని కమీషనర్ సదరు అంశాలను కౌన్సిల్ సమావేశంలో పెట్టలేదు.29వ వార్డులో మురుగుకాలువ నిర్మాణం కోరుతూ అక్కడి కౌన్సిలర్ బత్తుల అనీల్ లేఖ ఇవ్వక పోయినా ఆయన పేరుతో అంశాన్ని కౌన్సిల్ అజెండాలోకి తెచ్చారు.ఈ రెండు అంశాల విషయం కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే వివాదానికి దారి తీసింది.వచ్చిన అంశాలు అజెండాలో పెట్టకుండా, తాము చెప్పని అంశాలను అజెండాలోకి తేవడం పట్ల కమీషనర్ తీరును కౌన్సిలర్లు తప్పుపట్టారు.ఎన్‌టిఆర్, అబ్దుల్ కలాం విగ్రహాల ఏర్పాటుకు అనుమతుల విషయంపై ఎవరికి అభ్యంతరాలు ఉండవని వచ్చిన అంశాలు అజెండాలోకి తెస్తే కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని కాని కౌన్సిల్ హక్కులను కాలరాసేలా కమీషనర్ వ్యవహరించడం సరికాదన్నారు.అన్ని మీకు చెప్పే చేస్తున్నానంటూ కమీషనర్ తన చర్యను సమర్ధించుకోబోగా తమ మధ్య గొడవలు పెట్టే వైఖరి చీరాలలో కుదరదని, సరెండర్ చేసే దాకా తెచ్చుకోవద్దని కౌన్సిలర్లు తేల్చి చెప్పారు.కాగా ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టడాన్ని తాము వ్యతిరేకించడం లేదని స్థానిక శాసనసభ్యులు ఎమ్ మాలకొండయ్య చీరాలలో భారీ ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టేందుకు సిద్దంగా ఉన్నారని టిడిపిలో చేరిన కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ఈసందర్భంగా చెప్పారు. ఇలా కౌన్సిల్‌లో చెప్పడం ద్వారా అధికార పార్టీ తరపున తాము ఎన్‌టిఆర్ విగ్రహం పెడుతున్నామని అందువలన కావాలనే డాక్టర్ పాలేటి ఇచ్చిన ఎన్‌టిఆర్ విగ్రహం అంశాన్ని కౌన్సిల్ అంజెండాలోకి కమీషనర్ తేలేదన్న విషయం స్పష్టమైంది. పట్టణంలో మాస్టర్ ప్లాన్ సవరణలు, ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రతిపాదనలు, ఆర్థికసంఘం నిధుల వినియోగం,జనరల్ ఫండ్ వ్యవహారాలపై కౌన్సిల్ చర్చించారు.కుళాయి పన్నుల పెంపుదల అంశానికి సంబంధించి పన్నులు పెంచకుండా పాత పన్నులనే కొనసాగిస్తూ కౌన్సిల్‌లో తీర్మానం చేశారు.మున్సిపల్ షాపు రూముల కేటాయింపులు, ఎన్‌టిఆర్, అబ్దుల్ కలాం, వంగవీటి మోహనరంగా విగ్రహాల ఏర్పాటు, ఇలా పలు అంశాలపై కౌన్సిల్‌లో వివాదం, వాదోపవాదాలు జరిగిన అనంతరం విగ్రహాల విషయం, మురుగు కాలువ అంశాలు వాయిదా పడిన అంశాలపై ఈ నెల 15న అత్యవసర సమావేశం పెట్టి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్న నిర్ణయానికి కౌన్సిల్ సభ్యులు వచ్చారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, డిఇ టి రఘురామ్, టిపివో కాసా శ్రీనివాసరావు,వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు,కౌన్సిలర్లు బత్తుల అనీల్, సూరగాని లక్ష్మి, గుంటూరు ప్రభాకరరావు,కీర్తి వెంకట్రావ్,తోకల అనీల్, జి ఎబినేజర్, సల్లూరి సత్యానందం,దాసరి శ్రీనివాసులు, పాపిశెట్టి సురేష్,గోలి స్వాతి,పొత్తూరి సుబ్బయ్య,కె అరుణ్ కుమార్,చీమకుర్తి బాలకృష్ణ తదితరులు అంశాలపై మాట్లాడారు.

జాబ్‌మేళాలో 21మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఐసిఐసి బ్యాంక్, ఎయు బ్యాంక్, అపోలో టైర్స్, ఇలాగిరి లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కంపెనీలకు 42మంది హాజరు కాగా వారిలో 21మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి పి ప్రణయ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సాయిల్ బాబు మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళాలు, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హాజరైన అభ్యర్ధుల విద్యార్హత, అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని చెప్పారు. ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ బీగల, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్స్ గోపినద్, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సాయిల్‌బాబు

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎబిఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కలిగించేలా చిత్రలేఖన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో కమిషనరేట్ అఫ్ కాలేజీయేట్ ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా డిసెంబరు1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకుంటారని గుర్తు చేశారు. ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, ఎయిడ్స్ రోగులకు మద్దతు ఇవ్వడం, ఎయిడ్స్ ప్రతిరోధానికి ప్రపంచ సమాజాన్ని ఒకచోట చేర్చడని తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ప్రతి ఏటా ఒక కొత్త స్లొగన్ ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ, సహకారాలు అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చిత్రాలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, బాల గురవయ్య పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్న కాలేజీ ప్రిన్సిపాల్

గోశాలకు గడ్డి అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నాగయ్య, రోటరీ మిత్రుల సౌజన్యంతో శుక్రవారం హరి హర గోశాలకు ఒక ట్రక్ వరిగడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ మనకు అన్ని విధాలా ఉపయోగపడే గోవు జాతిని మనం సంరక్షించుకోవాలని అన్నారు. అందుకే రోటరీ ద్వారా గోశాలకు గోగ్రాసం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, గాడేపల్లి దివాకరదత్తు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు పునరుద్ధరణ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఈఈ మస్తాన్‌రావు అన్నారు. మండలంలోని కోటికలపూడి, పార్వతిపురం గ్రామాల్లో విద్యుత్తు తీగల పునరుద్ధరణ, నూతనీకరణలో భాగంగా గ్రామంలో విద్యుత్తు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

వన సమారాధనతో ఐకమత్యం

ప్రజాశక్తి - రేపల్లె

కార్తీక వనభోజనాల్లో కేబుల్ సిబ్బంది

కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ఉల్లాసం, సోదర భావం, సామాజిక ఐకమత్యం పెంపొందుతుందని న్యూస్ సంస్థ అధినేత సుఖవాసీ సతీష్ బాబు అన్నారు. నగరం మండలం ఏలేటిపాలెం గార్డెన్స్‌లో శుక్రవారం నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లోని ఎంఎస్ఒలు, న్యూస్ ఛానల్ సిబ్బందితో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం వల్ల సిబ్బంది మధ్య ఐకమత్యం పెరుగుతుందని అన్నారు. ఒకరికొకరు ఆత్మీయత, అనురాగాలతో కలసి మెలసి జీవించడానికి వన సమారాధన దోహదం చేస్తాయని అన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - కారంచేడు

రబీ కాలానికి సంబంధించి రైతులు పంటలు నమోదు చేసుకోవాలని ఎఒ కె సుధీర్ బాబు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు జరుగుతుందని, రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవలని చెప్పారు. రైతులు తమ ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్, వన్ బీ, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, ఫోన్ నెంబర్ సంబంధించిన పత్రాలు తీసుకొని ఆయా గ్రామాల్లో రైతు సేవ కేంద్రాల్లో అందచేయాలని చెప్పారు. కౌలు రైతులు కూడా తప్పనిసరిసరిగా కౌలు రైతు కార్డ్ తీసుకోవాలని అన్నారు. తదుపరి నమోదు చేసుకోవలని తెలిపారు. రైతులు పంట నమోదు చేసుకోవటం వలన పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకునేందుకు, ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టం, సున్నా వడ్డీ రాయితీ పొందుటకు ఉపయోగ పడుతుందని తెలిపారు. రబీ సీజన్‌లో స్వచ్ఛందంగా పంట బీమా చెల్లించిన రైతులకు బీమా వర్తించాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 25 లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ రత్నకుమారి

రైతులతో మాట్లాడుతున్న కారంచేడు ఎఒ కె సుధీర్‌బాబు

అద్దంకి : ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాభివృద్ధి సాధ్యమని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల ఎక్కువగా వాడకం వలన ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు భూమి చౌడు బారుతున్నదని చెప్పారు. భూమిలో సేంద్రియ కర్బనం పెరగాలంటే పచ్చిరొట్ట సాగు చేసి భూమిలో కలియ దున్నాలని చెప్పారు. పశువుల ఎరువు పొలంలో చల్లు కోవాలని సూచించారు. ఎడిఎ కె ధనరాజ్ మాట్లాడుతూ విత్తన శుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ పంటల భీమా చేయించుకోవాలని చెప్పారు. రబీ ఈ - పంట నమోదు మొదలైందని, అందరూ తమ పంటలు నసమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎ ఆజాద్, మోటుపల్లి నాగేశ్వరరావు, కామేపల్లి హనుమంతరావు, నాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి - నగరం

రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డులు, ఫైల్స్ తనిఖీ చేసి, సిబ్బందితో మహిళా పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వార్షిక తనిఖీ చేసి సంతృప్తికరం వ్యక్తం చేశారు. శాంతి భద్రత గురించి సూచనలు చేశారు. రేపల్లె రూరల్ సిఐ ఆర్ సురేష్ బాబు, నగరం ఎస్ఐ బి భార్గవ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో విద్యుత్ సబ్‌స్టేషన్

ప్రజాశక్తి - సంతమాగులూరు

సబ్ స్టేషన్లో పెచ్చులూడిన స్లాబు

స్థానిక 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం లోని కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 40ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో స్లాబ్ పైపెచ్చులూడి ఇనుప చూవ్వలు వేలాడుతున్నాయి. ఈ కార్యాలయంలో నిత్యం విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై ప్రతిరోజూ స్లాబ్ పైపెచ్చులూడి పైన పడుతున్నాయి. అధికారులు ఒక మూలన కూర్చుని విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగు తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం పునః నిర్మించాలని అధికారులు, సిబ్బంది, వినియోగదారులు కోరుతున్నారు.

దళిత సంఘ నాయకులతో చర్చిస్తున్న ఆర్డిఓ రామలక్ష్మి

అంబేద్కర్ విగ్రహం మార్పుపై చర్చ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఐలాండ్ సెంటర్లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నూతన ప్రదేశంలో ఏర్పాటు చేసేందుకు దళిత సంఘ నేతలతో ఆర్‌డిఒ శుక్రవారం సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణకు అనువుగా లేక పోవడంతో అంబేద్కర్ విగ్రహం ప్రస్తుతం ఉన్న స్థానం నుండి జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసేందుకు రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, డిఎస్పి తుపాకుల శ్రీనివాస రావు, స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. నూతన విగ్రహాన్ని కాంస్య విగ్రహంగా జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన తరువాత ప్రస్తుతమున్న విగ్రహాన్ని తొలగించే విధంగా దళిత నేతలు సమ్మతించారు. దీంతో ఏడాది నుండి చర్చల దశలో ఉన్న అంబేద్కర్ విగ్రహం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అనంతరం మిగిలిపోయిన జాతీయ రహదారి నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎన్ఆర్ఐ మౌనిక, ఎస్ఐ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్తీకమాస వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ వనభోజనాల్లో రకరకాల పిండివంటలతో ఎంతో ఆహ్లాదకరంగా విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ బూదాటి సుధాకర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్నిహితం పెరుగుతుందని అన్నారు. అందరూ కలిసి మెలిసి ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఖర్చుకు వెనుకాడకుండా విద్యార్థులకు మంచి భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకముందు కూడా పాఠశాల్లో ఏ కార్యక్రమం ఉన్నా అందరం కలిసి నిర్వహించుకుందామని తెలిపారు.

బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో వనభోజనాలు

భోజనాల అనంతరం విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు పోతినేని శంకరరావు, వాటర్ బాటిల్స్ బహూకరించి, ప్రతి విద్యార్థి ప్రతి రోజూ బాటిల్ తీసుకుని క్లాసులో కనపడాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కోవి శ్రీనివాసరావు, జె మూర్తి పాల్గొన్నారు.

ఎడిఎ ఆర్ విజయబాబు

వరి కోతలు కోయొద్దు

ప్రజాశక్తి - రేపల్లె

అల్పపీడన ప్రభావం కారణంగా వరికోతలను రైతులు వాయిదా వేసుకోవాలని ఎడిఎ ఆర్ విజయబాబు రైతులకు సూచించారు. ఈ నెల 28 నుండి డిసెంబర్ 1వరకు వర్ష సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు తొందరపడి వరి కోతలు కోయవద్దని తెలిపారు. ఇంతకు ముందు వరి కోతలు కోసిన రైతులు కుప్పలు వేసి పంటలను కాపాడుకోవాలని సూచించారు. హార్వేస్టర్ ద్వారా వరి కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో భద్రపర్చుకోవాలని చెప్పారు. వరి కోతలు కోసిన రైతులు మాత్రం కళ్లాల్లోని ధాన్యాన్ని త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. దళారులను నమ్మి మోసవద్దని, రైతులు తమకు నచ్చిన మిల్లుకు ధాన్యం విక్రయించుకునేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. వాతావరణం అనుకూలించే వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

హక్కుల మార్గాన్ని అనుసరించండి, నా ఆరోగ్యం, నా హక్కు అంతర్జాతీయ ఎయిడ్స్ దినం సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల చట్టాల్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ అన్నారు. బాధితుల హక్కులు, చట్టాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి సమాజంలో వ్యాప్తి చెందకుండా వివిధ రూపాల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఎయిడ్స్ నిర్మూల సమీకృత వ్యూహం రాష్ట్ర ప్రభుత్వం, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గుర్రాలకాలనీ, పసుమర్తిపాలెంలోని మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు డిసెంబర్ ఒకటిన ఎయిడ్స్ దినోత్సవం రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి ఔట్రిచ్ వర్కర్లు వి కరుణ, శ్రావణి, పిఈలు మల్లేశ్వరి, శివ పార్వతి, పార్వతి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

కార్తీక మాస దీపోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి సన్నిధిలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవం శ్రీ లక్కవరం స్వామీజీ జ్యోతి ప్రజ్వలనతో శుక్రవారం ప్రారంభించారు. ఈ దీపోత్సవంలో వేలాది మంది మహిళలు పాల్గొని దీపారాధన చేసి తీర్థ ప్రసాదాలు పొందారు.

బియ్యం, నగదు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

బియ్యం అందజేత

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు అమరా వీరాంజనేయులు పెండ్లి రోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహకారంతో వృద్ధాశ్రమాలకు 2బస్తాల బియ్యం, గవర్నమెంట్ హాస్పిటల్ నందు మధ్యాహ్నం భోజన పథకంకు రూ.4వేల నగదు, శ్రీకృష్ణ గోశాల గోవుల ఆహార నిమిత్తం రూ.2,500 కలిసి రూ.9,500 విరాళం శుక్రవారం అందజేశారు. పోలుదాసు రామకృష్ణ, గురుప్రసాద్, వీరాంజనేయులు, మధుసూదనరావు, తిరుపతిరావు, రామారావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు మానవ హక్కుల ఉల్లంఘనే

ప్రజాశక్తి - కారంచేడు

బాల్య వివాహాలు చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కింద వస్తుందని ఐసిడిఎస్ అధికారులు చెప్పా రు. మండలంలోని స్వర్ణ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ చిన్న పిల్లలకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. దీని వలన బాలికల్లో మానసిక, శారీరక అనారోగ్యాలు ఏర్పడ తాయని అన్నారు. సమాజంలో బాల్య వివాహాలు నిర్మూలించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. అంగన్‌వాడి కార్యకర్తలు సిహెచ్ శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, శివకుమారి, అనిత, శ్రీదేవి, హఫీజ పాల్గొన్నారు.

ర్యాలి నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

శివాలయంలో లక్ష బిల్వార్చన

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక గంగా పార్వతి సమేత భీమ రామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసంతోపాటు మాస శివరాత్రి సందర్భంగా తొమ్మిది మంది వేద పండితులు శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు. విగ్నేశ పూజ, రుద్రాభిషేకం, కోటి బిల్వపత్రాల అర్చన నిర్వహించారు.

అధికారులతో మాట్లాడుతున్న దామచర్ల సత్య, కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం

కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ సత్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఛాంబర్‌లో మత్స్యశాఖ అభివృద్ధి కార్యక్రమాలపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ తమీమ్, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పాలేరు, ముసి నదులు సముద్రంలో కలిసే ప్రదేశంలో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. శింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాల న్నారు. జిల్లాలో ఆక్వా సాగు, వివరాలు, రైతులు వినియోగిస్తున్న నాణ్యమైన మేత, రసాయనాలలో నిషిద్ధ యాంటి బయోటిక్స్ రహిత సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. యాంటీ బయోటిక్ నిర్మూలించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల పెట్టిన కేసులో..

రవీంద్రారెడ్డికి 14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో వర్రా రవీంద్రారెడ్డికి బాపట్ల ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి జి.రుక్మిణి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అసభ్యకర పోస్టులు పెట్టారన్న ఆరోపణలపై వర్రా రవీంద్రారెడ్డిపై గుంటూరు జిల్లా పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పెదనందిపాడు పోలీసులు రవీంద్రరెడ్డిని పీటీ వారెంట్‌పై కడప జైలు నుంచి తీసుకొచ్చి బాపట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏదుట శుక్రవారం హాజరు పరిచారు.న్యాయమూర్తి డిసెంబర్ 13 వరకూ 14 రోజులపాటు రవీంద్రరెడ్డికి రిమాండ్ విధించారు.

ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాలను పరిశీలిస్తే....కూటమి నాయకుల మధ్య చిచ్చు పెట్టాలనే ఉద్దేశంతో రవీంద్రారెడ్డి సోషల్ మీడియా గ్రూపుల్లో అసభ్యకర పోస్టులు, ఫొటోలు పెడుతున్నట్లు జనసేన సానుభూతి పరుడైన గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం గోగులమూడి గ్రామానికి చెందిన ఆముదాలపల్లి నరేంద్ర ఈనెల 4న పెదనందిపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పెదనందిపాడు ఎస్ఐ అద్దంకి మధుపవన్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా కడప జైలులో ఉన్న వర్రా రవీంద్రారెడ్డిని పీటీ వారంట్‌పై బాపట్ల కోర్టులో హాజరు పరిచారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రుక్మిణి రవీంద్రారెడ్డికి 14 రోజులు పాటు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు రవీంద్రారెడ్డిని కడప జైలు తరలించినట్లు తెలిసింది. అదేవిధంగా బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లోనూ రవీంద్రా రెడ్డిపై ఇదే తరహాలో కేసు నమోదైంది. బాపట్ల ఎస్పి తుషార్ డూడి ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఎస్పి తిరిగి విధుల్లో చేరిన తర్వాత భట్టిప్రోలు పోలీసులు రవీంద్రారెడ్డిని పీటీ వారంట్ పై అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం.

'రియల్' ఢమాల్

- పడిపోయిన స్థిరాస్తి వ్యాపారం
- ఆందోళనలో వ్యాపారులు
- తగ్గిన రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్ అయ్యింది. దీంతో వ్యాపారులు ఆందోళన చెందు తున్నారు. ఎన్నికల ముందు నుంచే రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టింది. ఎన్నికల అనంతరం పుంజుకుంటుందని వ్యాపారులు ఆశించారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత కూడా ప్రగతి లేకపోవడంతో వ్యాపారులు ఢీలా పడ్డారు. అడ్వాన్స్ వ్యాపారాలు ప్రారంభించిన కొందరు త్వరగా అమ్మి సొమ్ము చేసుకోవాలని చూశారు. వ్యాపారం పడిపోవడంతో కొన్న స్థలాన్ని విడిచి పెట్టుకోలేక అప్పులు తెచ్చి మారి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఎక్కువ మంది రియల్ వ్యాపారం చేస్తున్నారు. కొనేవారు, అమ్మేవారి కన్నా వ్యాపారులు, బ్రోకర్లే ఎక్కువ మంది ఉన్నారు.రియల్ ఎస్టేట్ భారీగా పడిపోవడానికి ఇదే కారణంగా చెబుతున్నారు. కొందరు అడ్వాన్సులు చెల్లించి పూర్తి మొత్తం చెల్లించలేక స్థలాలు వదులుకున్న పరిస్థితి ఉంది.

వెలవెలబోతున్న వెంచర్లు

యర్రగొండపాలెంలో 25 వెంచర్లు ఉన్నాయి స్థలాలు కొనేవారు లేక అవి వెలవెల బోతున్నాయి. పరిశ్రమలు లేకపోయినా ఇక్కడ రియల్ వ్యాపారం బాగా జరిగేది. వ్యవసాయ భూములను చదను చేసి వెంచర్లు ఏర్పాటు చేశారు. గతంలో తక్కువ సమయంలోనే వాటిని విక్రయించి బాగా లాభాలు గడించారు. కొందరు నెలలోపు రూ.కోట్లు గడిచారు. రియల్ వ్యాపారం జోరుగా సాగిన రోజుల్లో బ్రోకర్లు కోట్లకు పడగ లెత్తారు. గత వైసిపి ప్రభుత్వం అభివద్ధి పనులు చేయకపోవడం, రిజిస్ట్రేషన్ల ధరలు పెంచడం, వెంచర్లు వేసిన ప్రతిచోట కొందరు ప్రజాప్రతినిధులు వాటాలు కావాలని డిమాండ్ చేయడం తదితర సమస్యలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నట్లు వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్లు

2015 నుంచి 2023 వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవి. అప్పట్లో వ్యాపారాలు బాగా ఉండేవి. ప్రస్తుతం దాదాపు ఏడాది నుంచి రియల్ ఎస్టేట్ పడిపోవడంతో రోజుకు 10 నుంచి 15 లోపే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అవికూడా గతంలో వ్యాపారం చేసి సమయం కోరుకున్నవి, ప్రస్తుతం యర్రగొండపాలెం పట్టణంలో అక్కడక్కడ అవసరాల నిమిత్తం తీసుకున్న వాటికి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలుస్తోంది.

కొనేవారు లేక వెలవెలబోతున్న వెంచర్లు

వెంచర్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు

ఆర్థికంగా దెబ్బతిన్నాం

గర్నెపూడి సీమోన్, రియల్టర్

గత వైసీపీ ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం మందకొడిగా నడిచింది. కనీసం కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా వ్యాపారం పుంజుకుంటుందని అనుకున్నా. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు గడిచినా పెద్దగా మార్పు లేకపోవడంతో ఆర్థికంగా దెబ్బ తిన్నా, భవిష్యత్తులో కూడా ఇలాగే రియల్ ఎస్టేట్ ఉంటే మాత్రం ప్రత్యామ్నాయం చూసుకోక తప్పదు.

ఎప్పుడూ ఇలా జరగ లేదు

పోతుల ఆదినారాయణ రియల్టర్,

ఐదు ఏళ్ల నుంచి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా. ఎప్పుడూ ఇంత ఇబ్బంది పడలేదు. ఏడాది నుంచి మాత్రమే ఇలా ఉంది. అప్పులు తెచ్చి వ్యాపారం చేయాలంటే భయంగా ఉంది. వ్యాపారం సరిగా లేకపోవడంతో ఆదాయం తగ్గింది. నూతన ప్రభుత్వంలో కూడా వ్యాపారం పుంజుకోకపోవడం ఆశ్చర్యంగా ఉంది. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రియల్‌ఎస్టేట్ వ్యాపారం విడిచిపెట్టాల్సిందే.

పొగాకు పంట నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

మాట్లాడుతున్న సునీల్ కుమార్

రైతులు పొగాకు పంటకు బదులు ప్రత్యాన్మాయ పంటలను సాగు చేయాలని కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి జి. సునీల్ కుమార్ తెలిపారు. జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఉత్పత్తి పెరుగుదల రీత్యా పొగాకు గతేడాది ఉన్న డిమాండ్ ఈ ఏడాది ఉంటుందని ఊహించలేమన్నారు. రైతులందరూ పొగాకు నాణ్యత పెంపుదలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి కంపెనీ మేనేజర్ గోలి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి కంపెనీ మేనేజరు రామాంజనేయులు, జిపిఐ కంపెనీ మేనేజర్ ఉన్నం శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.